ఆశ్రమం నుంచి బయటకు వెళ్ళిన సంగతి తెలుసు. తరువాత ఏమయ్యాడో తెలియడం లేదు. అతడు తన స్వంత పనుల మీద కొన్ని రోజులపాటు కనపడకుండా పోవడం మామూలే కానీ స్వామి తల పెట్టిన కార్యక్రమం అతి దగ్గరగా వున్న ఈ సమయంలో అతడు ఇలా మాయమవడం ఆశ్చర్యంగా వుంది.

స్వామి తాలూకు మనుష్యులు ఇలా కలవరపడుతున్న సమయానికి అక్కడ రామ్‌లాల్ పైకప్పుకేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు. భవిష్యత్ శూన్యంగా కనపడుతూంది. రెండు కాళ్ళూ లేకుండా తను ఇక స్వామికి ఏ విధంగానూ ఉపయోగపడలేడు. ఇన్నాళ్ళూ చేసిన సేవ గురించి స్వామి ఓ పాతిక లక్షల దాకా ఇవ్వొచ్చు. తన దగ్గర ఓ యాభై లక్షలదాకా వుంది. శేష జీవితమంతా ఆ డబ్బుతో రిటైర్డ్ లైఫ్ గడపాలి.

అంతలో అతడికి ప్రవల్లిక అన్న మాటలు గుర్తువచ్చాయి ..... ..... ఎల్లుండి పొద్దున్న అనంతానంత స్వామికి ఫీలరు పంపిస్తాను రామ్‌లాల్ నువ్వు మీ రహస్యాలన్నీ మాకు చెప్పెయ్య దలచుకున్నావని.

స్వామి నమ్మడు.

కానీ తను వీలైనంత తొందరగా తన వాళ్లని చేరుకోవాలి. కనీసం తాను ఇక్కడున్నాడన్న విషయం తనవాళ్ళకి ముందు తెలియచేయాలి. పోలీసు కస్టడీలోకి వెళ్ళాక తప్పించుకోవడం కష్టం ముఖ్యంగా కాళ్ళు లేకపోయాక .....

..... కాళ్ళ సంగతి గుర్తుకు రాగానే అతడి మనసుని తిరిగి శూన్యత ఆవరించింది.

ఒక్క అనుమానం మాత్రం తీరలేదు.

ప్రవల్లిక డిపార్టుమెంట్ నుంచి సస్పెండయిందని తెలుసు. ఇక్కడ తనన్ని చేర్చడం. మరి ఈ విషయం పోలీసులకి తెలియబరిచిందా? తెలియబరిస్తే ఈపాటికి పోలీసులు దోమల్లా చుట్టుముట్టి వుండాలి బహుశా తెలియబర్చి వుండదు A5 బంధించినట్టే తనన్ని ప్రైవేట్‌గా బంధించి వుంటుంది.

ఇంకో కారణం కూడా వుంది. ఈ విషయమంతా పోలీసులకి తెలిస్తే విహారి మీద కూడా కేసు వుంటుంది. అందువల్ల దీన్ని వారి నుంచి దాయవలసిన అవసరం ఆమెకుంది. దాయనీ తను ఎలగూ ప్రైవెట్‌గా పాఠం చెపుతాడు ఇద్దరికీ!! కావాల్సిందల్లా ఇక్కడ నుంచి బయట పడడమే.

ఆలోచనలతోనే అతాడు నిద్రలోకి జారుకున్నడు

అర్థరాత్రి అకస్మాత్తుగా మెలకువ వచ్చింది అతడి పాము చెవులు ఏదో శబ్దాన్ని పట్టుకున్నాయి కళ్ళు విప్పి చూశాడు. గది నిశ్శబ్దంగా వుంది ఆస్పత్రి వాసన వరండాలో నుంచి లోపలికి వస్తోంది.

రెండు నిమిషాలు చూసి అతడు కళ్ళు మూసుకో బోతూ వుందాగా మళ్ళీ

రెండు క్షణాల తర్వాత ఒక వ్యక్తి లోపలికి వచ్చాడు. అతడి చేతిలో ఈక్వెలైజర్ 2000 వుంది.

ఈక్వెలైజర్ 2000 దాదాపు యాభయ్ వేల రూపాయల విలువ చేసే ఆయుధం కేవలం స్వామి ఆయుధ సంపత్తిలో మాత్రం వున్నది.

రామ్‌లాల్‌కి సంతోషం వేసింది తనని తప్పించటానికి తన మనుష్యులు వచ్చారు.

అతడు నవ్వుతూ తన అనుచరుడి వేపు చూశాడు. నోటికి జుట్టుకి అడ్డంగా గుడ్డ కట్టుకోవడం వల్ల పోలిక తెలియలేదు.

నన్నిక్కణ్నుంచి తీసుకెళ్ళటానికి ఏం ఏర్పాట్లు చేశాడు అని అడిగాడు గుసగుసగా సమాధానంగా ఈక్వెలైజర్ అతడివెపు గురిపెట్టబడింది.

క్షణాల్లో అతడికి జరుగుతున్నది అర్థమైంది వచ్చిన మనిషి తనని రక్షిచంటానికి కాదు, చంపటానికి వచ్చాడు.

..... అతడి ముఖం చెమటతో తడిసిపోయింది.

మరో సెకను అలస్యమైవుంటే అతడి శరీరం వేయి తూట్లు పడేది. ఈ లోపులో తలుపు దగ్గర చప్పుడయింది గుమ్మం దగ్గర విహారి నిలబడి వున్నాడు. అతడి చేతిలో సైలెన్సర్ చప్పుడు చేయకుండా పేలింది. అవతలి వ్యక్తి చేతిలో ఈక్వెలైజర్ క్రిందపడింది. మరోసారి పిస్టోలు పేలబోయే టైమ్‌లో ఆ వ్యక్తి చప్పున వచ్చిన వేపు పరుగెత్తాడు బాత్‌రూమ్ అవతల జీపు స్టార్టు చేసిన శబ్దం వినిపించింది అందులోకి ఎవరో దూకిన చప్పుడయింది.

అంతా క్షణాల్లో జగిరిపోయింది.

విహారి టాయిలెట్‌లోకి వెళ్ళి చూసి వస్తూ బాస్టర్డు తప్పించుకున్నాడు అన్నాడు.

రామ్‌లాల్ అతడివేపు కర్కశంగా చూశాడు. తనని అవిటి వాడిని చేసిన మనిషి అతడు. అయితే విహారిలో ఈ రకపు శత్రుత్వం ఏమీ కనపడలేదు. కుర్చీ లాక్కుని దగ్గిరగా కూర్చున్నాడు.

నీ కాళ్ళు విరగొట్టింది నేనే క్షమించమని అడగను. నువ్వు మాకు చేసిన ద్రోహానికీ దీనికీ చెల్లు ఇప్పుడు జరగవలసింది ఆలోచిద్దాం నీ ఫ్యూచరు ప్లాను చెప్పు అన్నాడు.

నిన్ను చంపడం అన్నాడు రామ్‌లాల్ విహారి నవ్వేడు.

నువ్వు మా దగ్గర ఇక్కడ ఈ ఆస్పత్రిలో వున్నావని ప్రవల్లిక స్వామికి తెలిసేలా చేసింది. దాని ఫలితమే ఇప్పుడు నీ మీద ఈ హత్యాప్రయత్నం.

విహారి ఆగి తిరిగి చెప్పడం ప్రారంభించాడు నాకూ ప్రవల్లికకీ నీ విషయంలో బేధాభిప్రాయం వచ్చింది. తన కుటుంబానికి చేసిన అన్యాయానికి నీ మీద పగ తీర్చుకుంటానన్ని తను అంటున్నది. నీ ద్వారా స్వామి రహస్యాలు తెలుసుకోవాలని నా ఉద్దేశ్యం.

నేను చచ్చినా చెప్పను.

నీ స్వామి జరిగి పోయారు స్వామి మరో అనుచరుడు కూడా నాల్రోజుల క్రితం ఇవాళే

అన్నాడు. నా చేతిలో చచ్చాడు. ఇప్పుడు నువ్వు అంటున్నావు. ఇంకో కృష్ణాలాల్ చేతిలో చస్తావు. అయిదు నిమిషాలక్రితం చావబోయావు కూడా విహారి మాటలు పూర్తికాకుండానే ప్రవల్లిక వచ్చింది. బయట జీపులోకి దూకిన వ్యక్తి దొరికిపోయాడు అంది.

ఏమిటి వాడి ప్లాను?

రామ్‌లాల్‌ని చంపడం ..... అంది ప్రవల్లిక ..... సి.బి.ఐ. చీఫ్ దగ్గర నేను మాట్లాడిన ప్రతిమాటా స్వామికి తెలుస్తూంది ఎలా తెలుస్తూంది అర్థం కాలేదు ..... ఎలా తెలుస్తున్నది అనేది పట్టించుకోకుండా స్వామికి తెలియవలసిన మాట ఒకటి అన్నాను రామ్‌లాల్ మనలో కలిసిపోయాడు మనకి అప్రూవర్‌గా మారిపోయాడు అని దాని ఫలితమే ఇది నేను అన్నమటలు కూడా స్వామికి చేరివుంటాయి ఫలితమే ఈ హత్యా ప్రయత్నం .....

వారి మాటలు శ్రోతలా వింటూన్న రామ్‌లాల్‌కి జరిగింది అర్థమైంది.

ప్రవల్లిక అబద్దమాడిందన్న విషయం స్వామికి తెలీదు. నిజంగా తను వీళ్ళలో చేరిపోయాడనుకుని తనని చంపటానికి మనిషిని పంపాడు.

అతడి కళ్ళు ఎర్రబడ్డాయి.

ఒక్కసారి ..... ఒక్కసారి ఇక్కణ్నుంచి బయటపడగలిగితే చాలు తర్వాత వీరి సంగతి తేలుస్తాను. ఆ విషయమే పదే పదే అనుకున్నాడు.

ఈ లోపులో డాక్టర్ దయానంద కృష్ణమూర్తి లోపలికి వచ్చాడు. నర్స్ చెప్పింది ఏం జరుగుతూంది ఇక్కడ గొడవ.

పేషెంట్ మీద హత్యా ప్రయత్నం జరిగింది డాక్టర్.

మైగాడ్ ఎలా? కంగారుగా అడిగాడు డాక్టర్.

విహారి జరిగిందంతా చెప్పాడు. కృష్ణమూర్తి ఆందోళనగా చూశాడు.

ఆ ప్రయత్నం చేసిన వ్యక్తి దొరికాడన్నాడుగా వెంటనే పోలీసులకి ఫోన్ చేస్తాను ..... ఏడి తను?

వద్దు డాక్టర్ అడ్డుపడ్డాడు విహారి ఇతడిని అక్కడ నుంచి మార్చి మరో సురక్షితమైన ప్రదేశంలో దాచాలి పోలీసులకి తెలియబరిస్తే ఏముంది? మరు నిమిషం స్వామికి ఇతడెక్కడున్నాడో తెలిసి పోతుంది. మనుష్యుల్ని పంపి చంపించేస్తాడు.

అయినా న్యాయంగా అయితే?

న్యాయం కసిగా అన్నాడు విహారి ..... న్యాయం గురించి మట్లడుతున్నారా డాక్టర్ మీరు? మీ కొడుకును చంపింది వీళ్ళు ఇదిగో ఈ అమ్మాయి తండ్రిని చంపింది వీళ్ళు. వీళ్ళని ఏ న్యాయము ఇంతవరకు ఏం చెయ్యలేకపోయింది. అందుకే దాన్ని ఈ రోజు నేను నా చేతుల్లో తీసుకోవాలనుకుంటున్నాను. చెప్పండి అంకుల్ మీరు నాకు సాయం చేస్తారా చెయ్యరా అదీగాక మీ దగ్గిరుంచితే ఇతడి చావు ఖాయం వాళ్ళ చేతుల్లో.

దయానంద కృష్ణమూర్తి ఎటూ తేల్చి చెప్పలేనట్టు ఆలోచనలో పడ్డాడు. ఇద్దరూ అతడి

వేపే చూస్తున్నాడు. రామ్‌లాల్ దృష్టి బల్లమీద ఉన్న పిస్టల్‌మీద పడింది విహారి పేల్చిన పిస్టల్ అది.

అతడు చురుగ్గా ఆలోచించాడు.

ఆస్పత్రిలో వుంటే పోలీసుల ఇంటరాగేషన్, చిత్రహింసలు తప్పవు. విహారి తీసికెళితే పాతకక్షలు తీర్చుకుంటాడు తన మనుష్యుల్తో ప్రమాదం ఎప్పుడూ పొంచి వుంటుంది.

తన వాళ్ల దగ్గిరకి వెళ్ళిపోవడం క్షేమం వాళ్ళు తనని అపార్థం చేసుకున్నమాట నిజమే. కానీ తను వెళ్ళి వీళ్ళు ఆడిన నాటకం సంగతీ తను ఎటువంటి పరిస్థితులలోనూ రహస్యాలు బయటపెట్టబోడన్న సంగతీ స్వామికి తెలియబరిస్తే చాలు. శేష జీవితం సుఖంగా గడిచిపోతుంది. ఒక్కసారి తన వాళ్ళని చేరుకుంటే ఆ తర్వాత విహారికి ఇంతకు ఇంత జవాబు చెప్పొచ్చు.

ఈ ఆలోచనతో అతడు మెరుపులా చెయి సాచి బల్లకింద పిస్టల్ తీసుకుని డాక్టర్‌కి గురిపెట్టాడు. విజయగర్వంతో నవ్వుతూ. ఇప్పుడు మీరందరూ నా చేతుల్లో ఉన్నారు విహారి వెళ్ళి ఫోన్ తీసుకురా నేను అర్జెంటుగా స్వామితో మాట్లాడాలి నా  కోసం మా వాళ్ళు వాహనం తెచ్చే వరకూ ఎవరి స్థానాలలో వాళ్ళు కదలకుండా నిలబడండి విహారి వెళ్ళి ఫోన్ తీసుకురా అన్నాడు.

విహారి కదల్లేదు.

ఊ తొందరగా ఆజ్ఞాపించాడు.

విహారి డాక్టర్ వేపు చుశారా అంకుల్ ఇతనెలాంటివాడో పాముకన్నా భయంకరమైనవాడు అతని మీద జాలి చూపించడం అతన్ని చట్టం పరిధిలో ఉంచాలనుకోవడం అనవసరం ఇతనికి సరయిన జవాబు చెప్పగలిగేది ఇతనితో బేరం పెట్టగలిగేది నేనొక్కడినే అంటూ రామ్‌లాల్ దగ్గర కొచ్చాడు.

ఆగు ఆగక్కడే అరిచాడు రామ్‌లాల్ విహారి ఆగలేదు. మరింత దగ్గరకు వచ్చాడు. రామ్‌లాల్ అతడిని  గూరి చూసి ట్రిగ్గర్ నొక్కాడు.

పిస్టల్ పేలలేదు.

విహారి నవ్వేడు నువ్వెలాంటివాడివో డాక్టరు గారికి చూపించడం కోసమే పిస్టల్ నేనక్కడ పెట్టాను రామ్‌లాల్. నీకన్నా నేను తెలివయిన వాడినని చెప్పటమే నా ఉద్దేశ్యం అంటూ పిస్టల్ అతని చేతుల్లోంచి తీసుకున్నాడు.

రామ్‌లాల్ ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోలేదు. విహారి డాక్టర్‌తో ఇతన్ని నేను తీసుకు వెళుతున్నాను అంకుల్ ..... రేపు సాయంత్రం ఆపరేషన్ థియేటర్‌కు డైరెక్టుగా తీసుకొస్తాను. అని కృష్ణమూర్తి జవాబు కోసం ఎదురుచూడకుండా అతడిని చక్రాల కుర్చీలోకి చేర్చాడు ప్రవల్లిక సాయం చేసింది. అలాగే ఆ కుర్చీని వ్యాన్‌లోకి తీసుకెళ్ళారు ఇద్దరూ.

ఆ తర్వాత ఒక అరగంటసేపు వ్యాన్ ప్రయాణం చేసింది. తనని ఎక్కడ ఉంచుతున్నారో

రామ్‌లాల్‌కి తెలియలేదు. విహారి తనకన్నా టఫ్ అని మాత్రం తెలీడం. అతడు క్రమ క్రమంగా ధైర్యం కోల్పోతున్నాడు. తను అవిటివాడు అయ్యాడన్న వార్త తను పనికిరాడని తెలియగానే తన మనుష్యులే తనమీద హత్యా ప్రయత్నం చేయబోవడం..... ఇవన్నీ అతడి మీద తెలియకుండానే ప్రభావాన్ని చూపించాయి. అప్పటి వరకూ తన శరీరాన్నీ బలాన్ని నమ్ముకున్నవాడు అతను వ్యాన్ ఒక ఇంటిముందు ఆగింది లోపలికి తీసుకెళ్ళాడు.

ఇక పడుకో ప్రొద్దున్న కలుసుకుందాం? పక్కమీద చేర్చిన తర్వాత విహారి అన్నాడు.

విహారి రామ్‌లాల్ పిలిచాడు. విహారి ఆగాడు. రామ్‌లాల్ పళ్ళు బిగించి అన్నాడు ఇంతకు ఇంత పగ తీర్చుకుంటాను.

విహారి నవ్వి బ్రతికుంటే? అన్నాడు రేపు సాయంత్రం నీకు ఆపరేషన్ అని మీ వాళ్ళకి తెల్సు మొత్తం తన సైన్యాన్నంతా దింపుతాడు స్వామి. నిన్ను రక్షించటం కష్టం కావొచ్చు. నీకు రక్షణ యిచ్చే విషయంలో పోలీసుల సాయం కోరను.

నా నుంచి నీకేం కావాలి?

స్వామి తాలుకూ రహస్యాలు.

ఏ రహస్యాలు?

విహారి టైమ్ చూసుకున్నాడు. అర్థరాత్రి రెండు గంటలయింది. బిజినెస్ మాట్లాడటానికిది సరయిన టైమ్ కాదు. అయినా అడిగావు కాబట్టి చెపుతాను విను. కాళ్ళు లేని నువ్వు ఉడకపెట్టిన బంగాళాదుంపతో సమానం స్వామికి ఇకముందు ఎందుకూ పనికిరావు. అందుకని నిన్నెలాగూ వదిలించు కోవటానికి ప్రయత్నిస్తాడు. నువ్వు బ్రతికుంటే పోలీసులకు ఏనాటికయినా తన గురించి సాక్ష్యమిస్తావన్న అనుమానం అతడికి వుంటుంది. ఒకప్పుడు అతడికి నువ్వు కుడిభుజం కావొచ్చు. కానీ ఆ కృతజ్ఞత అనేది అతడికి లేదని నువ్వు గుర్తించే వుంటావు. ఇప్పుడు నీకున్న మార్గాల్లో అన్నింటికన్నా ఉత్తమమైనది నాకు సాయం చేయడం. విభిషణుడు రాముడికి సాయపడినట్లు నువ్వు స్వామి తాలూకు గుట్టుమాట్ల అన్నీ నాకు చెప్పావనుకో ఈ యుద్ధంలో నేను గెలుస్తాను. నీకు స్వామి నుంచి ఇక ప్రమాదం వుండదు. ఇప్పటివరకూ నువ్వు సంపాదించిన ఆస్థితో నువ్వు, నీ కుంటుంబం హాయిగా బ్రతకొచ్చు ఇది నా ప్రపోజల్ వప్పుకుంటావా?

వప్పుకోను అన్నాడు రామ్‌లాల్ ..... మా వాళ్లకి నిజం ఏనాటికయినా తెలుస్తుంది. నేను మరణించినా సరే, నీ అంతు వాళ్ళు తేల్చక వదలరు.

సరే అయితే నువ్వు అడిగావు కాబట్టి చెప్పానంతే, ఆలోచించుకో గుడ్‌నైట్ అని వెళ్ళిపోయాడు విహారి.

ఆ రాత్రి రామ్‌లాల్‌కి మరి నిద్ర పట్టలేదు. ఏ చప్పుడయినా అటు చూడడంతోనే సరిపోయింది. ఇంట్లో అలికిడి లేదు. తనకి తోడు కూడ ఎవరూ లేరని గ్రహించాడు. కానీ అతడి ఊహ తప్పని పొద్దున తెలిసింది. వెలుగులో దాన్ని ఓ మధ్య తరగతి ఇల్లుగా గుర్తించాడు. అది [illegible]